# కర్నూలు । నంద్యాల వార్త

4 ఫిబ్రవరి , 2025 మంగళవారం పేజీలు 4


## గిరిజనుల అభివృద్ధికి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి భరోసా..

**: శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్బంగా చిరు వ్యాపారాలకు చెంచులకు అవకాశం**

**ఆత్మకూరు,ఫిబ్రవరి03,ప్రభాతవార్త:** నల్లమలలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధికి అన్ని విదాలుగా తమ సహకారం ఉంటుందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నాగులూటి, బైర్లూటి చెంచు గూడెల మహిళలు, గిరిజనులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్బంగా చిరు వ్యాపారులకు అటవీశాఖ అడ్డంకులను తొలగించాలని ఎంఎల్ఏకు వినతి పత్రం అందజేశారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిలు, ప్లాస్టిక్ వస్తువులు వాటికి తావు లేకుండా వ్యాపారాలు చెంచు గిరిజనులు చేసుకోవాలని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి భరోసా కల్పించారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రి బ్రహోత్స వాల సందర బ్ంగా నల్లమల అటవీ ప్రాంతంలో పాదయాత్రగా వెళ్తే భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ముందుంటామని అన్నారు. ముఖ్యంగా చెంచుల జీవన విదానం ఉపాధి అవకాశాలు ఆర్థిక వనరులపై కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక చొరవ తీసుకుంటామని చెంచు గూడెల మహిళలకు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి భరోసా కల్పించారు. త్వరలోనే మహాశివరాత్రి బ్రహోత్స వాల సందర్బంగా నాగులూటి, బైర్లూటి, పెచ్చేర్వు చెంచు గూడెలను సందర్శించి గిరిజనుల అభివృద్ధికి సహయ సహకరాలు అందించే విదంగా కూటమి ప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, నాగులూటి గ్రామ సర్పంచ్ గురువమ్మ,



వెంటాపురం ఈశ్వర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, శివప్రసాద్‌రావు, నాయకులు, కార్యకర్తలు, చెంచు గిరిజన మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ముస్లిం మైనార్టీ సెల్ ..అధ్యక్షులుగా షేక్ హుస్సేన్ నియామకం

**: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో షేక్ హుస్సేన్**



**బనగానపల్లె, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:**
బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ హుస్సేన్(అనిల్) మరియు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పూజారి శ్రీనివాసులును వైఎస్సార్‌సీపీ పార్టీ నియమించింది. ఈ మేరకు వారు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈసందర్బంగా షేక్ హుస్సేన్, పూజారి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో పార్టీ పదవులు అప్పగించిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఇందుకు కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, అబ్దుల్ ఖైర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ.. చైర్మన్ పీఠంపై.. వైసిపిలో గుసగుసలు..!?

- కనుమరుగు అవుతున్న పార్టీలో అంతర్గత రాజకీయాలు
- పట్టణంలో వైసిపి రాజకీయాలలో కీలక సూత్రధారులు ఎవరు
- త్వరలోనే పార్టీలో చిన్నబిన్నంగా రాజకీయాలు
- ఆ ప్రజాప్రతినిధి ఒప్పుకుంటే రూ.5లక్షలు ఇస్తాను అంటూ విమర్శలు
- పీఠంపై ఎందుకు ఇంత ఉత్సాహంగా వైసిపి రాజకీయాలు కొనసాగుతున్నాయి



**శ్రీశైలం నియోజకవర్గంలో కంచుకోట లాంటి పార్టీని కూటమి ప్రభుత్వం బీటలు వాలే విదంగా చీలికలు చేసి 2024 సంవత్సంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలో వైసిపి పార్టీ ఓటమి పాలు అయిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలసిందే. అయితే పార్టీలో అంతర్గత రాజకీయాలు కొనసాగుతండడంపై మరో కొత్త రకమైన రాజకీయాలను త్వరలోనే ఆ పార్టీలో కొనసాగించే విదంగా ఆత్మకూరు పట్టణంలో వైసిపి నాయకులో గుసగుసలు అధికంగా వినిపిస్తున్నాయి. ఆ.. చైర్మన్ పీఠంపై.. కన్నేసిన నాయకుడు ఎవరు అనే చర్చ జోరుగా కొనసాగుతుంది. గత మూడు నెలల నుంచి వైసిపి పార్టీలో ఒకవైపు ఓటమి చెందాము అనే నాయకత్వం లోపాలు మరో వైపు అదే పార్టీలోనే పార్టీ చీలికలు చేసుకునే విదంగా వర్గాల వారిగా రాజకీయాలు కొనసాగిస్తున్న తీరుపై పలువురు రాజకీయాలు విశ్లేషకులు మేదావులు ఆచార్యానికి గురి అవుతున్నారు.**

**ఆత్మకూరు,ఫిబ్రవరి03,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనుమరుగు అవుతున్న వైసిపి రాజకీయాలను మళ్లీ తెరపైక తెస్తున్న ఆ నాయకులు ఎవరు అనే విషయాలు తెలియాల్సి ఉంది. ఆత్మకూరు పురపాలక సంఘంలో జరిగే వర్గపోరు రాజకీయాలలో వైసిపి పార్టీ నేతలు త్వరలోనే చిన్నబిన్నంగా మారబోతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. గత నాలుగు నెలల నుంచి ఆత్మకూరు పురపాలక సంఘంలో ఏ హోటల్ దగ్గర చూసిన ఎక్కడా ఉన్న ఇవే విషయాలు మాట్లాడుకోవడం ఆ పార్టీకి నేతలకే చెందిందని చెప్పవచ్చు. మరో వైపు ప్రజా పరిపాలనను దృష్టిలో ఉంచుకోని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వానికి మరో ప్రతిపక్ష పార్టీ అనేదే లేకుండా పోయింది. శ్రీశైలం నియోజకవర్గం గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరవేయడంతో వైసిపి క్యాడర్ మొత్తం పట్టుకోల్పోవడం జరిగింది. అయితే వైసిపి పార్టీలోనే నాలుగు వర్గాల మద్య జరుగుతున్న ఆత్మకూరు పురపాలక రాజకీయాలపై మరింత ఉత్కంఠగా మారిందని చెప్పవచ్చు. ఈ రాజకీయాలను చూస్తుంటే చిల్లర రాజకీయాలుగాకొనసాగుతున్నట్లు మరో వైపు చర్చ కొనసాగుతుంది. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చ దిశగా ముందుకు వెళ్తూంటా అభివృద్ధిపై బురద చల్లె విదంగా వైసిపి రాజకీయాలు కొనసాగే తీరుపై నేటికి అర్థం కానీ పరిస్థితి నెలకొంది. త్వరలోనే వైసిపి పార్టీలో చిన్న బిన్నంగా రాజకీయాలు మారుతున్నాయనే విషయాలు పలువురు మేదావులు, విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. అసలు మున్సిపాలిటి రాజకీయాలు తెరమీదకు ఎందుకు వస్తున్నాయనే విషయాలు తెలియాల్సి ఉన్నాయి. మరో నాయకుడు వైసిపిలో ప్రస్తుతం జరిగే రాజకీయాలు దృష్టిలో ఉంచుకోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లే శక్తిసామార్థ్యాలు ఉనా న్నయనే దైర్యంతో తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తున్నారు. మరి ఈ గుసగుసల వైసిపి రాజకీయాలకు తెరపడుతుందా లేక ఇలాగే కొనసాగుతుందా అనే విషయాని వేచి చూద్దాం.

## డిఐజిని కలిసిన కొత్త ఎస్పీ విక్రాంత్



**కర్నూలు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన సంధర్భంగా విక్రాంత్ పాటిల్ సోమవారం ఉదయం కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ను కర్నూలు రేంజ్ డిఐజి కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## చట్టపరంగా.. న్యాయం చేస్తాం

**: పి జి ఆర్ ఎస్ లో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.



## సూర్య రథ గమనానికి సూచిక.. రథసప్తమి..!

- కాలానికి కొలమానం సూర్యమానం..
- అంతరంగంలో ప్రవేశించే భగవచ్ఛక్తి.. ఆదిత్యుడు..
- సూర్యుడు పుట్టిన రోజే రథసప్తమి..
- సర్వదేవతా సమాహారమే సూర్య భగవానుడు..
- నేడు రథసప్తమి..



**కోసిగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
"జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్.. తమోరిం సర్వపాపఘ్నం.. ప్రణతోస్మి దివాకరమ్".. ప్రపంచానికి ప్రాణశక్తిని అందించే సర్వవ్యాపి నారాయణుడు సూర్య భగవానుడు.. ఆయన సకల లోకములకు ఆత్మ స్వరూపుడు.. ప్రపంచానికి కాలస్వరూపుడు.. గ్రహరాజు, దేవతలలో అగ్రగణ్యుడు, జ్ఞానాన్ని పంచే శివరూపుడు, మోక్షాన్ని ప్రసాదించే జనార్ధనుడు, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్నిచ్చే అగ్నిదేవుడు.. అందుకే శ్రీ సూర్యభగవానున్ని ప్రత్యక్ష దైవంగా భావిస్తారు.. సూర్యుడు లేనిదే సృష్టి లేదు.. రేయింబవళ్లుండవు..ముఖ్యంగా కాలానికి కొలమానం సూర్యమానం.. సకల చరాచర సృష్టికి, జీవరాశి మనుగడకు సూర్యశక్తి తప్పనిసరి.. భాస్కరుడు భూ మండలాన్ని ప్రకాశింపచేస్తాడు..సూర్యుడు సర్వ దిక్కులకు వ్యాపించి సర్వ శుభాలను, దీర్ఘాయువును ప్రసాదిస్తాడు"..

సూర్య సంచారాన్ని అనుసరించి ఉత్తరాయనం, దక్షిణాయనంగా సంవత్సర కాలాన్ని విభజిస్తారని పెద్దలు తెలుపుతున్నారు.. మకరం నుండి మిధున రాశి వరకు గత సూర్య సంచారాన్ని ఉత్తరాయన పుణ్య కాలంగా భావిస్తారు..ఈ కాలం ఎంతో శుభప్రదమైనదని, ఆరోగ్య కారకమని, మోక్షప్రదాయకమని పురోహితులు తెలుపుతున్నారు.. అందుకే ఉత్తరాయన కాలంలో మరణం సంభవిస్తే సూర్య మండలం ద్వారా ఉత్తమ లోకాలకు జీవి చేరుతుందని పురాణాలు ఘోషిస్తున్నాయి.. అందుకే భీష్మాచార్యుడు శరతల్పగతుడై ఉత్తరాయనం వచ్చే వరకు వేచి ఉండి దేహ త్యాగం చేసాడని శాస్త్రాలు చెబుతున్నాయి.. సూర్యోపాసన ప్రాముఖ్యాన్ని రామాయణంలో కూడా వివరించడం జరిగింది. మహర్షి విశ్వామిత్రుడు ఆవిష్కరించిన గాయత్రీ మంత్రమే సూర్యోపాసనగా కొందరు భావిస్తారు. అగస్త్య మహాముని ద్వారా ఆదిత్య హృదయాన్ని స్వీకరించిన శ్రీరాముడు రావణ సంహారం చేసినట్లుగా రామాయణం వివరిస్తోంది.. సర్వదేవతా సమాహారమే సూర్య భగవానుడని అందరూ విశ్వసిస్తారు..దివాకరుని ప్రతి నిత్యం సేవించేవారికి అన్ని రకాల దీర్ఘరోగాలు మటుమాయం అవుతాయని నానుడి.. సూర్య కిరణాలలో అనంతమైన శక్తి నిమికృతమై ఉంటుందనేది ఉవాచ..

**సూర్య కాంతి విశిష్టత:**
సూర్యకాంతి మన కంటికి శ్వేత వర్ణంలో కనిపించే సప్తవర్ణ కారకం.. సూర్యకాంతిలో సప్త వర్ణాలు కనిపిస్తాయి..ఏడు రంగులనే సప్త అశ్వాలుగా మహర్షులు పేర్కొన్నట్లుగా తెలుస్తోంది..చన్నీటి స్నానం చేసే వారి ఆరోగ్యం బాగుంటుందని అందరికి తెలుసు.. దీని వెనుక సూర్యుని ప్రభావం ఎంతో ఉంది..నదీ, చెరువులలోని నీరు సూర్య కిరణాల తాకిడికి తేజస్సు సంతరించుకుంటుంది.. ఎవరైతే ఆ చన్నీటిని స్నానం చేస్తారో వారు ఆ తేజస్సుని నుభవించగలుగుతారు.. సూర్యుని లేలేత కిరణాలు మన శరీరానికి ఎంతో మేలు చేకూరుస్తాయి.. ఈ విషయాన్ని విజ్ఞాన శాస్త్రం కూడా అంగీకరించింది. మహిళలు కాన్పు అయిన తరువాత నవజాత శిశువుకి కామెర్లు సంభవిస్తే. ప్రతిరోజూ సూర్యోదయ కాలంలో పది నిమిషాలు చొప్పున పది రోజులు పాటు ఎండలో ఉంచినట్లయితే వ్యాధి తగ్గు ముఖం పడుతుందని వైద్యులు చెబుతుంటారు.. అది చాలా మంది తల్లులకు తెలుసు.. సూర్యుడు లేనట్లయితే భూమిపై జీవరాశి మనుగడ ఉండదు.. సూర్యుడు జీవరాశికి కావల్సిన అన్ని రకాల అవసరాలను తీర్చి ఈ భూమండలాన్ని కాపాడుతున్నాడు.. అందుకే ఆ దినకరుడి ఆరాధన ఆచారంగా వస్తోంది.. ఈ దినకరుడు రెండు, మూడు రోజులు దర్శన మివ్వక పోతే లోకాలు తల్లడిల్లిపోతాయి.. సూర్యుని మూడు దశలైన సూర్యోదయం, మధ్యాహ్నం, సూర్యాస్తమయం సృష్టి, లయలను పోలి ఉంటాయని వేద పండితులు ద్వారా తెలుస్తోంది..

## పిజిఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి : జాయింట్ కలెక్టర్ నవ్య

**కర్నూలు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :**
పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఆదోని వద్ద 51, పత్తికొండ ఆర్డీఓ వద్ద 39, కర్నూలు ఆర్డీఓ వద్ద 34, ఆదోని ఆర్డీఓ వద్ద 29, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 24 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని



త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు రీఓపెన్ అయిన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 22ఎ గ్రీవెన్సులు జిల్లాలో సుమారు 326 ఓపెన్ అయ్యాయని, అందులో కృష్ణగిరి తహశీల్దార్ వద్ద 76, గోనెగండ్ల తహశీల్దార్ వద్ద 68 ఎక్కువ శాతం ఓపెన్ అయ్యాయని పరిష్కారం అయ్యే సమస్యను ఎప్పటికపుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడానికి ఆప్షన్ ఎనేబుల్ చేయడం జరిగిందని, కావున ఆడిట్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పత్తికొండ ఆర్డీఓ వద్ద 17, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15, ఆర్డీఓ కర్నూలు వద్ద 10, డిఎస్ఓ వద్ద 2, ఎఓ కలెక్టరేట్, జిల్లా పురావస్తు అధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, డిఎస్పీ కర్నూలు, మున్సిపల్ కమీషనర్, వక్ఫ్ బోర్డు వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పు న పెండింగ్ లో వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి.

**: పిజిఆర్ఎస్ కు 198 దరఖాస్తులు.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధిః :** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సేకరిస్తున్న సర్వే పగడ్బందీగా నిర్వహించి నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో 17 శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను జియో ట్యాగింగ్ చేసి ఫోటో అప్లోడ్ చేయడంతో పాటు సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే హౌస్ హోల్డ్ డేటాను కూడా పక్కాగా జియో కోఆర్డినేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. మనమిత్ర వాట్సాప్ గ్రూపు ద్వారా 161 పౌర సేవలను అందించేందుకు సచివాలయం సిబ్బంది సమాయత్తం కావాలన్నారు. ప్రతి సెక్రటేరియట్ నుండి ఒక సర్వీస్ అన్న వాట్సాప్ ద్వారా అందించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు మన మిత్ర వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసిందని అధికారులందరూ సమర్థవంతంగా పనిచేస్తూ ముమ్మర సేవలను అందించాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ఈ




ఆర్థిక సంవత్సరం 2,156 యూనిట్ల లక్ష్యాన్ని కేటాయించారని ఈమేరకు అర్హులైన వ్యక్తులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రెవెన్యూ, రీసర్వే కు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.


## బొమ్మిరెడ్డిపల్లిలో ఘనంగా బండలాగుడు పోటీలు

- పోటీలను ప్రారంభించిన కర్నూలు రేంజ్ డిఐజి
- కోయప్రవీణ్,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు తో జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, నాయకులు..

**వెల్దుర్తి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త**
మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో పామయ్యతాత తిరుణాల సందర్బంగా అఖిల భారత ఒంగోలు జాతి కోడెల బండలాగుడు పోటీలు మాజీ ఎంపిపి,జిల్లా తెదేపా నాయకులు యం.శైలజ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గ్రామప్రజలు,నాయకులతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్, కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి, డాక్టర్.కెక్రిష్ణమోహన్‌లు హజరయ్యారు.వారు బొమ్మిరెడ్డిపల్లికి చేరుకోగానే హాజరవుతున్నారని జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు, నాయకులు రామాంజనేయులు తదితరులు



పూలబోకెలు అందించి మేళతాళాలు,బాణసంచా కాల్చుతూ స్వాగతం పలికారు.వారు బండలాగుడు పోటీల ప్రాంగణానికి చేరుకొని పూజాకార్యక్రమాల అనంతరం బండపైకి ఎక్కి చెర్నకోలా తిప్పుతూ పోటీలు ప్రారంభించి సభాస్థలిపై కూర్చొని బండలాగుడు పోటీలను వీక్షించారు.ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.50వేలు (డాక్టర్. గురునాథ్, కొత్తకోట, నంద్యాలజిల్లా) ,రెండో బహుమతి రూ.40వేలు(విష్ణువర్ధన్‌రెడ్డి బాలయ్య గారిపల్లె, కడపజిల్లా),మూడోబహుమతి రూ.30 వేలు (గుడూరు శివారెడ్డి లక్ష్మీంపల్లి,రాజు, సీసంగుంతల, నంద్యాలజిల్లా), గెలుపొందిన



విజేతలకు బొమ్మిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు దాతలుగా ఉండి జిల్లాతెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐలు రామయ్యనాయుడు, మధుసూధన్‌రావు, ఎస్సై అశోక్,మాజీ ఎమ్మెల్యే మణిగాంధి,కర్నూలు మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ నిడ్జూరు రామ భూపాల్‌రెడ్డి, జిల్లా తెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు, నాయకులు మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, యం.రామాంజనేయులు,లక్ష్మీరెడ్డి,నర్సాపురం రాజేశ్వరరెడ్డి, చెర్లకొత్తూరు పుల్ల య్య, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, తిరుమలేష్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, కోదండపాణి,శ్రీధర్,యం.జి.నాగరాజు,శ్రీనాథ్,నాగరాజు,భరత్,శ్రీనివాసులు,అల్లుగుండు దశరథుడు, గుంటుపల్లి రాజశేఖర్,మదార్‌పురం మనోహార్, బాలాజీ (మహీంద్ర) తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నెహ్రు నగర్ గ్రామం నందు శివాలయ విగ్రహ ప్రతిష్ట

**: విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఫరూక్ మరియు ఫిరోజ్**



**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధిః :**
నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలంలోని నెహ్రు నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ఆరోహణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఫరూక్ గారు హాజరై, గ్రామ ప్రజలతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గ్రామ అభివృద్ధిపై మాట్లాడుతూ నెహ్రు నగర్ నందు శివాలయం నిర్మాణాన్ని గ్రామస్తులందరు కలిసి నిర్మించడం శుభపరిణామని గ్రామ ప్రజల శ్రమదానంతో ఆలయ నిర్మాణం పూర్తయినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ శివాలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించడంతో పాటు గ్రామ అభివృద్ధికి ఒక కేంద్రంగా మారాలిఅదేవిధంగా ఫరూక్ మాట్లాడుతూ నెహ్రు నగర్ గ్రామం అభివృద్ధిలో ముందుకు సాగాలని, రహదారులు, తాగునీరు, విద్య, ఆరోగ్య పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తరుపున కృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలి

**-ప్రజా సమస్యల పరిష్కారవేదికలో నాగేంద్రుడు యాదవ్**



**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** జిల్లాలో బిసి భవనాలు ఏర్పాటు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల ఇంచార్జీ నాగేంద్రయాదవ్ కోరారు. ఈమేరకు నంద్యాల పట్టణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రాజకుమారి గణియాకు వినతిపత్రం సమరి ్పంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018 జీవో ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి జిల్లాలోని 50 సెంట్ల స్థలంలో బీసీ భవన నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించారు. అందులో భాగంగా నంద్యాల జిల్లాలో బీసీలు ఎక్కువగా ఉన్నారని వారి అభివృద్ధి బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టరును కోరారు. అదేవిధంగా మహాత్మజ్యోతిరావు పూలే సాయిత్రిబాయి పూలే నంద్యాల ప్రధాన కూడలిలో విగ్రహా అవిష్కరణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల కోసం రూ.890 కోట్లు కేటాయించిన చంద్రబాబుకు బీసీలు రుణపడి ఉంటారన్నారు. బీసీల స్వయం ఉపాధి పథకం 7వ తేదిలోపు అర్హత ఉన్న బీసీలు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకొని పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలు ఏర్పాటు చేసి బీసీలను చైతన్యపరిచాలన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీసీ సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొలిమిగుండ్లలో ఉచిత కంటి వైద్యశిబిరం

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శివాలయంలో మంగళవారం రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు నేడు ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తామని ఈ ఉచిత వైద్యశిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## కొలిమిగుండ్ల మండలంలో 110 చేతిబోర్లు అందుబాటులోకి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మొత్తం అన్ని గ్రామాల్లో కలిపి 199 చేతిపంపు బోర్లు ఉండగా 110 చేతిపంపు బోర్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యగా 110 చేతిపంపు బోర్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు కొలిమిగుండ్ల, అంకిరెడ్డిపల్లె, చింతలాయిపల్లె మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బోర్లను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలియజేశారు.

## గ్రామాలకు మహర్దశ

**- మంత్రి బీసీ చొరవతో శరవేగంగా జరుగుతున్న సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో దాదాపు రూ.91లక్షల వ్యయంతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి చొరవతో స్థానిక తేదేపా నాయకులు మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసి పెద్ద ఉసేనయ్య సారథ్యంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ మరమ్మతు పనులు శరవేగంగా జరుగుతున్నట్లు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఎన్ఆర్ఈజీఎస్ పరిధిలో రూ.20లక్షలు, డీఎంఎస్ ద్వారా రూ.71లక్షలు మొత్తంగా రూ.91లక్షలతో పలుకూరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదే విధంగా గత ఆరు నెలల క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలకు మహర్దశ పట్టిందని స్థానిక గ్రామ పంచాయతీ ఈవో బాలాంజనేయులు పేర్కొన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని దీనికి మంత్రి సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వల్లెపు శివశంకర్, ఎంపిటిసి పెద్ద ఉసేనయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి03, ప్రభాతవార్త;** ఆదోనిలో అక్రమాలకు పాల్పడుతున్న నేషల్‌స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐవైఎఫ్ పట్టణాధ్యక్షులు బసాపురం లింగప్పలు డిమాండ్ చేశరు. ఈ మేరకు సోమవారం వారు సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు విద్యార్థుల నుంచి రూ.300 పరీక్ష ఫీజు ఉంటే రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. నెల రోజుల నుంచి నేషనల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ధర్నా చేస్తున్నా ఆధారాలతో సహాయ నిరూపించినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో సరిపడా స్టాఫ్ లేకుండా ల్యాబ్ లేకుండా ఆడపిల్లలకు మగ పిల్లలు కలిసి ఒకే బాత్ రూమ్ పెట్టుకుని ధనార్జనే ధ్యేయంగా నిర్వహిస్తున్న కళాశాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు వాపోయారు. అనంతరం వారు సబ్ కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకుపోయారు. అక్కడ ఉన్న పోలీసులు కలుగజేసుకుని నచ్చజెప్పారు. సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుసేని, అంజి, గణేష్, వీరేష్, నాగప్ప, వినయ్, నాగేంద్ర, వీరేంద్ర, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగ బాలలకు నిత్యావసర కిట్లు పంపిణీ



**నంద్యాల టెక్కె, 03 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెయింట్స్ ఆన్స్ మానసిక దివ్యాంగుల కేంద్రంలో 70మంది దివ్యాంగ బాలలకు సోమవారం నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. అలాగే శారీరక దివ్యాంగునికి రూ.5వేలు విలువ చేసే చక్రాల కుర్చీని అందజేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు నిత్యావసర కిట్లు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం చేసే కార్యక్రమాలకు నంద్యాల ఐఎంఏ, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు హరినాథ్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, అనిల్ కుమార్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, మామిళ్ల నాగరాజు, సుధాకర్‌రెడ్డి, సోమేశుల నాగరాజు, దివ్యాంగుల కేంద్ర నిర్వాహకులు సిస్టర్ రీనా జోస్, సిస్టర్ జోసెఫ్ రాణి, సిస్టర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అజీం బ్రిలియంట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**చాగలమర్రి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** స్థానిక పాతబస్టాండ్ పరిధిలో వున్న అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అబాకస్ విశ్వం ఎడ్యుకేషనల్ వారి ఆధ్వర్యంలో కడప జోనల్ స్థాయి హాజరత్ అయేషా గర్ల్స్ స్కూల్‌లో నిర్వహించిన ప్రతిభ పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్లో మూడవ తరగతికి చెందిన ఆర్షద్‌కు లెవెల్ వన్ కేటగిరిలో మొదటిస్థానాన్ని కైవసం చేసుకొని జోనల్‌స్థాయిలో గుర్తింపు పొందారు. పాఠశాల కరస్పాండెంట్ అన్సర్ బాష విద్యార్థులకు అబాకస్ చెప్పిన అరుణజ్యోతిని అభినందించారు. అలాగే ప్రతిభ పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించారు.

## అట్ట హసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**కోడుమూరు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి జాతర సందర్భంగా స్థానిక క్రీడాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సోమవారం కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న అట్టహసంగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పోటీలల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడా కారులతో మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. అనంతరం ఇక్కడ నిర్వహించే క్రికెట్ పోటీలల్లో విజేతలైన క్రీడాకారులకు గత మూడేళ్ల నుంచి భారీ స్థాయిలో నగదు ప్రొత్సాహకాన్ని అందిస్తున్న మాచాపురం గ్రామానికి చెందిన పాలవారి భాస్కరరెడ్డి ఔత్సాహకాన్ని వక్తలంతా అభినందించారు. ఇదే స్పూర్తి రాబోయే రోజుల్లో కూడా అందించాలని కోరారు. ఈ పోటీలకు జిల్లాలోని ఆయా తాలుకాల నుంచి 40 జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులు,కోడుమూరు తాలుకా క్రికెట్ అసోసియోషన్ అధ్యక్షులు అద్దుగుల రఘురామిరెడ్డి,స్టీరింగ్ కమిటి సభ్యులు నర్రానాగేశ్వరరావు,ఎం.ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య, బలరామ్, దయకార్, ప్రతాపరెడ్డి,క్రికెట్ ఆర్గనైజర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గోనెగండ్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో సోమవారం రైతు సేవా కేంద్రంలో డీసీఎంఎస్,ఏపీ మార్కు ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రంను ఏవో హేమలత,డీసీఎంఎస్ సాత్యనారాయణ ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కందులకు కనీస మద్దత్తు ధర రూ.7550 ప్రకారం రైతుల నుంచి కొనుగోలు చేయబడుతుందని తెలిపారు.ఖరీఫ్ సీజన్‌లో కంది పంటను సాగు చేసి ఈ క్రాప్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారి పంటను మాత్రమే కొనుగోలు చేస్తున్నట్లు వారు తెలిపారు.కంది పంటను అమ్మదలిచిన రైతులు తమ గ్రామాలలోని రైతు సేవా కేంద్రంలో పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.రైతుల నుంచి డీసీఎంఎస్ వారు తమ సొంత గోనెపంచులలో కొనుగోలుచేస్తారని వారు పెర్కొన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి,టీడీపీ నాయకులు నజీర్ సాహెబ్, తిరుపతయ్యనాయుడు,ఏఈవో ఆరుణకుమారి,పులిరాజు, మహేంద్ర,షఫి,రాజ్యలక్ష్మి, చైతన్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ

**--డాక్టర్.విఆర్ యాదవ్ స్వచ్ఛంసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేత..**

**వెల్దుర్తి,ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని కెజిబివి పాఠశాలలో సోమవారం డాక్టర్.విఆర్ యాదవ్ స్వచ్ఛంసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్టడీమెటీరియల్‌ను అందించారు.ఈ పుస్తకాలను పాఠశాల ప్రిన్సిపాల్ షాకీరాబేగం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినీలకు పంపిణీ చేశారు.మంచి ఉద్దేశ్యంతో పంపిణీ చేసిన ఈ పుస్తకాలను మీరు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆమె విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు తది తరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా వసంతపంచమి



**వెల్దుర్తి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** వెల్దుర్తి పట్టణంలోని శ్రీవిద్యానికేతన్,శ్రీ శారదవిద్యానికేతన్,శ్రీ సత్యసాయి, శర్మాస్‌యుపి, అమరావతి,పద్మవిద్యావికాస్ పాఠశాలల్లో వసంతపంచమి సందర్భంగా సోమవారం పూజాకార్య క్రమాలు, అక్షరాభ్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీశాదం విద్యానికేతన్ పాఠశాలలో విద్యా ర్థులతో దేవతల వేషధారణ వేయించారు. నిర్వాహకులు కాత్యా యినీ, జలప్రతాప్‌లు విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు.ఆయా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు జి.రమణాచలంహరినాథ్, జలప్రతాప్, కాత్యాయినీ, రమణయాదవ్, గఫూర్, రంగమణిమేడం,దుర్గ, శిల్ప,రాము, బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్‌కు ఆహ్వానం

**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఈనెల 20వ తేది నుండి ఐదు రోజుల పాటు జరిగే సాయిబాబానగర్‌లో తిక్కస్వామి దర్గా కార్యక్రమానికి వైఎసార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డా.దాల్మిల్ అమీర్‌కు ఆహ్వానించారు. ప్రతియేటా జరిగే ఈదర్గా కార్యక్రమానికి ఎంతో ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. 1945 సంవత్సరం నుండి సిద్ధిపొందిన తరువాత దర్గాను స్థాపించబడింది. స్వామివారి యొక్క మహాత్యములు దుష్టాతంగా వెల్లడి అయినందు వల్ల ఆయనకు అనేక భక్తులు వచ్చి వారి కార్యములు సఫలమయినందు వల్ల అన్నదానములు మరియు భక్తి కొలది ద్రవ్యసహాయం చేయుటకు తిక్కస్వామి దర్గా ప్రత్యేకత కలదని కమిటీ సభ్యులు తెలిపారు. మేళ పక్కీర్లతో అతివైభవంగా ఉరుసు మహోత్సవ కార్య క్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈకార్యక్రమానికి ఏ పార్టీ నాయకులతో సంబంధం లేకుండా ప్రతియొక్క భారతీయులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని తెలిపారు.

## బంగారు విగ్రహాన్ని విరాళం ఇచ్చిన ఎంఎల్ఏ

**:-ఈరన్నస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహణ**

**:-తీర్థప్రసాదాలతో ఆశీర్వదించిన అర్చకులు**



**మంత్రాలయం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ఉరుకుందలో వెలసిన శ్రీ ఈరన్నస్వామి దేవాలయానికి మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి,ఆదోనిమాజీ ఎంఎల్ఏ వై.సాయిప్రసాద్‌రెడ్డిలు సోమవారం బంగారు విగ్రహాన్ని దేవాలయానికి విరాళంగా అందజేశారు.సుమారు కెజి బంగారంతో చయించిన ఈ విగ్రహాన్ని తలపై ఉంచుకొని ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు.శ్రీ ఈరన్న స్వామివారి మహా కుంబాభిషేకం మహోత్సవం సందర్భంగా ఈ విగ్రహాన్ని ప్రదీప్‌రెడ్డితోపాటు వీరు విరాళంగా అందజేశారు.ముందుగా ఆలయ అర్చకులు సాంప్రదాయ ప్రకారం వీరికి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ముఖద్వారం వద్ద వినాయక విగ్రహానికి,లక్ష్మిఅమ్మవారి విగ్రహానికి పంచలోహాలతో చేయించిన రెండు కిరీటాలు,రెండు ధ్వజ తోరణాలను ఆలయ ఈఓ సమక్షంలో బహూకరించారు.వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ అమలు చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి - సీఐటీయు జిల్లా నాయకులు నారాయణస్వామి

**- ప్రాజెక్టులు పూర్తి చేయాలి - ఏఐటీయుసీ జిల్లా నాయకుడు భూపేశ్**



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం ముందు నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్‌లోని బయట ఎటువంటి చర్చ జరగకుండా 2019లో వేతనాల కోడ్‌ను, 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత కోడ్, ఆరోగ్య మరియు పని పరిస్థితుల కోడ్‌ను ఆమోదించి రెండు రోజుల్లో రాష్ట్రపతి ముద్ర పొందింది. రూల్స్‌ను ఆమోదించి మోడీ మూడవ ప్రభుత్వంలో అమలు చేయడానికి సిద్దంగా ఉంది. ఏనాడైనా అమలు ఉత్తర్వులు ఇస్తామని ఇటీవలే ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రీ బడ్జెట్ సమావేశంలో కార్మిక నాయకుల సమావేశంలో ప్రకటించింది. కార్మిక నాయకులంతా దీన్ని వ్యతిరేకించారు. దేశ వ్యాప్తంగా భారీగా నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నారాయణ స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ను అమలు చేసే విధానాన్ని, ఈ బడ్జెట్‌లో కార్మికులకు చట్టం తీసుకుని వారికి నెలకు రూ.26వేలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎం, ఏఐటీయుసీ భూపేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రాజెక్టుల పై ప్రత్యేక శ్రద్ద వహించి వాటికి తగిన నిధులు కేటాయించాలని వేదావతి ప్రాజెక్టు, నగరడోణ రిజర్వాయర్ పనులు ప్రారంభించేలా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను ఏప్రిల్ 1వ తేది నుండి అమలు చేయాలని బీజేపీ ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని అలాగే కార్మిక చట్టాలు, ఉద్యోగ, ఉపాధి, వైద్య, ఆరోగ్య, విద్యా రంగాలకు 2025-2026 బడ్జెట్‌లో పెంచాలని, అసంఘటిత కార్మికులకు కూడా పీఎఫ్, ఈఎస్ఐ చట్టాన్ని అమలు చేస్తూ పీఎఫ్, ఈఎస్ఐ కార్మికులకు ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కొరకు ఈనెల 5వ తేదిన పది కార్మిక సంఘాలు తలపెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయుసీ మండల ప్రెసిడెంట్, సీఐటీయు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీదేవికి పూజలు



**ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాయలూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంతవేడుకల సందర్భంగా పాఠశాలలో ఉన్న సరస్వతీదేవి విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు షరీఫ్ పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో మూలనక్షత్రం అశ్వయిజ శుద్ద సప్తమి నాడు అమ్మవారు అయిన చదువుల తల్లి సరస్వతీదేవి అలంకరణతో పూజలు చేయడం అనవాయితీగా నిర్వహించడం జరిగింది. ప్రతి విద్యార్థి సరస్వతీదేవిని మనసులో ఆరాధించాలన్నారు. విద్యార్థి దశ నుంచి పెద్దల పట్ల, దైవం పట్ల మంచి నడవడిక నడుచుకోవాలని ఆయన అన్నారు. సరస్వతీరోజు విద్యార్థులందరు తమకు సంబంధించిన పుస్తకాలన్నింటిని సర్వతీదేవి వద్ద ఉంచి తమకు మంచి భవిష్యత్తును కలిగేలా వేడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్దులకు అన్నదాన కార్యక్రమం



**చాగలమర్రి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో ఉన్న క్రైస్తవ అనాధశ్రమంలోని వృద్దులకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జూటూరు అనంతస్థాయి పుట్టినరోజు సందర్భంగా అనాధరక్షక్ సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో రవికుమార్, పద్మజ, వల్లంకొండ సాయి సుదర్శన్‌రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువే ఏకైక ఆస్తి

**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ప్రతి పేద విద్యార్థికి చదువే ఏకైక ఆస్తి అని వారిని సరైన సమయంలో సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని సంజీవనగర్, బాలాజీ కాంప్లెక్స్ తదితర బ్రాంచిలలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎల్‌కేజి నుండి 6వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులతో పలకపై అక్షరాభ్యాసాన్ని చేయించారు. ప్రతిఒక్కరు చదువుకొని ఐఏఎస్, ఐపిఎస్‌లుగా చేరుకోవాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటలతో ఆరోగ్యం పధిలం



**గోనెగండ్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలకు,కూరగాయలతో ఆరోగ్యం పధిలంగా ఉంటుందని మండల వ్యవసాయశాఖ అధికారి హేమలత అన్నారు.సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని వ్యవసాయ శాఖ కార్యాలయం దగ్గర రైతు సాధికార సంస్థ, ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వార పండించిన కూరగాయాల స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏవో హేమలత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వార పండించిన పంటలలో నాణ్యత ఉంటుందని ఎక్కువ కాలం మన్నిక వస్తాయని తెలిపారు.ఖర్చు కూడా చాల తక్కువగా ఉంటుందని తెలిపారు.వీటిని తింటే మనుషులకు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.గోనెగండ్ల మండలంలో రెండు యూనిట్లు పనిచుస్తున్నాయని గాజులదిన్నె యూనిట్,వేముగోడు యూనిట్ ఉన్నాయన్నారు.గాజులదిన్నె యూనిట్ కింద నాలుగు గ్రామాలు,వేముగోడు,యూనిట్ కింద రెండు గ్రామాలు పనిచేస్తు తమ పోలంలో 20 సెంట్ల భూమిలో ప్రకృతి వ్యవసాయం చేస్తు కూరగాయలు పండిస్తున్నారని ఆమె తెలిపారు.కార్యాలయాల దగ్గర ఈ స్టాల్స్ ఏర్పాటు చేయడం వల్ల రైతులు,ప్రజలు వీటినుంచి అవగాహన కలుగుతుందని అందు చేత ఈ స్టాల్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.కావున రైతులు ప్రకృతి వ్యవసాయం ను చేయాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జిలు,రైతులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల ధరఖాస్తులపై గౌడ్ కులస్థులకు అవగాహన



**రుద్రవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** రుద్రవరంలోని శ్రీభాస్కర నందిశ్వరస్వామి ఆలయ సమీపంలో మద్యం దుకాణాల ధరఖాస్తులపై గౌడ్ కులాలకు ఆళ్లగడ్డ, ఎక్సైజ్ సిఐ విజయ్‌కుమార్ సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ్ (ఈడిగ) కులాలకు ఆళ్లగడ్డ నియోజకవర్గం మున్సిపాలిటి పరిధిలో ఒక మద్యం దుకాణాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఈదుకాణానికి సంబంధించి గౌడ్ కులస్థులు ధరఖాస్తు చేసుకునే విధానం తదితర అంశాలపై వారికి వివరించారు. మద్యం దుకాణం లైసెన్స్‌కు సంబంధించి 50 శాతం సబ్సిడితో రెండు సంవత్సరాలకు సంబంధించి మొత్తం రూ.55 లక్షలు లైసెన్సు కొరకు చెల్లించాల్సి ఉంటుందని ఇందులో మొదటి విడతగా రూ.18,33,334లు చెల్లించాలని, రెండవ సంవత్సరం రూ.30,25,000లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ధరఖాస్తులు ఆళ్లగడ్డ ప్రొహిబిషన్ లేక ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఈనెల 5 సాయంత్రం 5గంటల లోపు ధరఖాస్తుకు సమయం ఉందన్నారు. ధరఖాస్తుకు ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే తమను సంప్రదించాలని వారికి సూచించినట్లు తెలిపారు.

## గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**కొత్తపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గిరిజనులు ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తహశీల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్జీటి సంస్థ సహకారంతో వికలాంగులైన చెంచులకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో తమ చిన్నారులను ఉన్నత చదువులు చదివించాలన్నారు. చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు.ఈకార్యక్రమంలో ఆర్జీటి సంస్థ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**చాగలమర్రి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** స్థానిక పట్టణ సమీపంలో ఉన్న శ్రీభారతి విద్యామందిరం పాఠశాలలో వసంతపంచమి సందర్భంగా విద్యార్థులకు సోమవారం సామూహిక విద్యాభ్యాసం నిర్వహించారు. పూజారి ప్రతాప్ శర్మ ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించి సరస్వతీహోమం కార్యక్రమంలో సురేంద్రనాథ్‌రెడ్డి, మౌనిక, ఫర్ణికారెడ్డి, శివారెడ్డి, ధరణిదేవి, జగన్‌రెడ్డి, విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల విద్యాధికారి అనురాధ ఉపాధ్యాయులతో కలిసి సరస్వతీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు మదనపల్లె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మేడం ప్రభాకర్, కార్యదర్శి ఆర్‌సి సుబ్బరావు గుప్తా, జాయింట్ సెక్రెటరీ సుంకు రాజేష్, ఆచార్యులు ప్రసాద్‌రావు, కాంతారావు, మాతాజీలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేమన సాక్షాత్తు దేవుడే... ఇకపై వేమన భగవాన్...

**- యోగి వేమన పద్యాలలోని జ్ఞానంపై ప్రచారం**

**- త్రైత సిద్ధాంతం-ప్రబోధా సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షుడు కె.రామచంద్రుడు**



**గడివేముల, ఫిబ్రవరి03, ప్రభాతవార్త;** వేమన సాక్షాత్తు దేవుడే అందుకే ఇకపై వేమన భగవాన్ అని త్రైత సిద్ధాంతం-ప్రబోధా సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షుడు కె.రామచంద్రుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ సభ్యుల ఆధ్వ్యంలో మండలంలోని ఓందుట్ల, ఐబోగుల గ్రామాల్లో గురువు రాసిన వేమన గారి పద్య వివరణ కలిగిన నిగూఢ తత్వార్థ బోధిని గ్రంథం మరియు త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథముల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కె.రామచంద్రుడు మాట్లాడుతూ త్రైత సిద్ధాంత ఆదికర్త, ఇందూ జ్ఞాన ప్రదాత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు రచించిన నిగూఢ తత్వార్త బోధిని అనే గ్రంథంలో 110 వేమన పద్యాలకు ఆధ్యాతిక వివరం రాశరు. వేమన దైవాంశ సంభూతుడని, వేమన భగవానన్‌అని గ్రంథంలో రాశరని చెప్పారు. నేటితరంకు వేమన పద్యాల జ్ఞాన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. వేమన పద్యం వేయి విధములు అర్థాలు అమరి ఉండవచ్చు కానీశోధించి చూస్తే అంతా ఆత్మజ్ఞానమే ఉంటుందని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ద్వారా తెలిసిందన్నారు. ప్రతిఒక్కరూ వేమన పద్యాలలోని పరమర్థాని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-మిడుతూరు కమిటీ అధ్యక్షులు కె.రామచంద్రుడు, గోకారి, శ్రీను, సుబ్బలక్ష్మి, సుజాత, హైమావతి, రవణమ్మలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో పార్వేట ఉత్సవ మూర్తులకు గంగుల ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలోని శ్రీకన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహాస్వామివారిని అలాగే శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారిని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజలునిర్వహించి ఆశీర్వాదాలు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సమాచార హక్కు చట్టాన్ని స్వార్థానికి ఉపయోగించరాదు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టాన్ని మన స్వార్థానిక కాకుండా నిజమైన సమాచారం కోసం ఉపయోగించుకోవచ్చునని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ డా.చావలి సునీల్ ఆదేశాల మేరకు పట్టణంలోని మూడవ సచివాలయం (వడ్డేపేట) నందు సమాచార హక్కు చట్టంపై అవగాహాన సదస్సు నిర్వహించారు, ఈ సంధర్భంగ కమీషనర్ మాట్లాడుతు సమచార హక్కు చట్టం 2005 వచ్చిందని, ప్రభుత్వ కార్యాలయాలలో అత్యంత అవసరమైన సమాచారం కోసం అడగవచ్చని, వ్యక్తిగతంగా, ఇతర దురుద్దేశాలతో సమాచారా చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని, 10 ఏండ్ల సమాచారం, 25, ఏండ్ల సమాచరం, జీవిత కాలం సమాచరం అనే మూడు రకాల సమాచరం తీసుకోవచ్చునని అయితే కొన్ని నిభంధనలు ఉంటాయని వాటి ప్రకారం ఇవ్వడం జరుగుతుం దన్నారు. కోరిన సమాచారం 30 రోజులలో అందజేస్తారని కమీషనర్ తెలిపారు. ప్రజలు చట్టాలపై అవగామాన కలిగి ఉండాలని తమకు కావలసిన సమాచారం పొంద వచ్చునని ఆమె తెలిపరు. ఈ కార్య క్రమంలో టిపిఓ రంగస్వామి, సీనియర్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి తద తరులు పాల్గొన్నారు.



## లక్ష డప్పులు..వేల గొంతులతో కదిలి రండి..

**:-హాలో మాదిగ..ఛలో హైదరాబాద్ పోస్టర్ విడుదల చేసిన ఎంఆర్‌పియస్..**



**కోసిగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ఎస్‌సీ వర్గీకరణ అమలుకై మాదిగలందరూ లక్షల డప్పులతో వేల గొంతుకలతో హైదరాబాద్‌కు తరలి రావాలని ఎంఎస్‌పి జిల్లా నాయకులు దుర్గప్ప,ప్రముఖ సీనియర్ నాయకులు రాఘవులు పిలుపునిచ్చారు..సోమవారం స్థానిక బిఆర్.అంబేద్కర్ సర్కిల్‌లో హైదరాబాద్‌లో జరుగుతున్న లక్ష డప్పులు-వేల గొంతులు అనే భారీ ప్రదర్శనకు సంబందించి గోడ పత్రికలను విడుదల చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7వతేదిన హైదరాబాద్‌లో ఎంఆర్‌పియస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఇందుకోసం కోసిగి మండలంలోని మాదిగ, మాదిగ ఉప కులాలకు చెందిన వారు ప్రతి ఇంటి నుండి ఒకరు తమ వద్దనున్న డప్పులను తీసుకునిలక్షలాదిగా తరలి రావాలన్నారు.. ప్రపంచం నలుమూలల్లో ఉన్న మాదిగ సోదరులందరికి లక్ష డప్పులు వేల గొంతులు వినపడేలా సభ దద్దరిల్లి పోయేలా సత్త చూపించేందుకు రావాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొమ్ముర‌ామన్న, ఎంఆర్‌పియస్ అధికార ప్రతినిధి మొండి నరసింహులు, ఎంఆర్‌పియస్ నాయకులు హనుమంతు ఈరన్న, ఎంఈఎఫ్ నాయకులు కొట్టాల ప్రభాకర్, సీనియర్ నాయకులు కోడి ఉరుకుందప్ప, మండల నాయకులు నరసింహులు, దొడ్డి యోహాన్, అశోక్, సుధాకర్, సామేల్, జైపాల్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు..

## స్మశాన స్థలాన్ని మార్చాలి



**మంత్రాలయం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:**మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలోవున్న స్మశాన వాటిక స్థలాన్ని అధికారులు మార్చాలని జైభీం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కెం జానయ్య మాదిగ అన్నారు. సోమవారం స్మశాన స్థలాన్ని మార్చాలని కోరుతూ మంత్రాలయంలో పెద్దఎత్తున ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని స.నం 113 లో దళితుల ఇళ్ళముందు ఉన్న 1.50 ఎకరముల స్మశాన స్థలాన్ని రద్దుచేయాలని కోరారు.అదేవిధంగా స.నం 125,126లో సుమారు 3.54 ఎకరముల స్మశాన భూమిని పెద్దపంపయ్య,పెద్ద బసన్నగౌడు,తెలుగు భీమయ్యలు ఆక్రమించుకున్నట్లు తెలిపారు.కావున వెంటనే ఆక్రమించుకున్న వ్యక్తుల భూమిని ప్రభుత్వ అధికారులు గుర్తించి దానిని రద్దుచేసి స్మశానానికి వినియోగించాలని కోరారు.లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం తహశిల్దార్‌రవికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జైభీం ఎంఆర్‌పిఎస్ నాయకులు గర్జి హనుమన్న,మాదిగ రత్నం,సంగటి యోహాను, రామారావు, మల్లయ్య, అంజినయ్య, రాజు, ఈరన్న,యేసేపు.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం రైతులకు న్యాయం చేయాలి

**:-శ్రీమఠం అన్యాయాలను అరికట్టాలి**
**:-పెద్దఎత్తున ఆందోళన చేసిన రైతులు**
**:-తహశిల్దార్‌కు వినతిపత్రం అందజేత**




**మంత్రాలయం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** నియోజక వర్గకేం ద్రమైన మంత్రాలయంలో ఉన్న అమాయక రైతుల భూములను ఆన్‌లైన్‌లో నమోదుచేసుకున్న శ్రీమఠం నుండి మాభూములను మాకు ఇప్పించి మాకున్యాయం చేయాలని మంత్రాలయం రైతులు సోమవారం పెద్దఎత్తున ఆందోళన చేశారు.స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌నుండి తహశిల్దార్ కార్యాలయం వరకు ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతాత, ముత్తాత లకాలంనుండి గ్రామంలోని స.నం 157,165,273-3 లో ఉన్న సుమారు 50 ఎకరముల భూమిని మాకు తెలియకుండా అన్యాయంగా ఆన్‌లైన్‌లో ఎక్కించుకొని శ్రీమఠంవారు మాకు అన్యాయం చేస్తున్నారంటూ మంత్రాలయం రైతులు రాఘన్న.గురురాజు,రాజు,,హంపమ్మ, కృష్ణవేణి, జయలక్ష్మి తదితర ఽసుమారు 100 మంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి మాకున్యాయం చేయాలని తహశిల్దార్ రవికి వినతిపత్రం అందజేశారు.నివేదిక ఉన్నతాధికారుల పంపి న్యాయం చేస్తామని తహశిల్దార్ హామీ ఇచ్చారు.

## మాదిగల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

**ప్యాపిలి పిబ్రవరి3(ప్రభాతవార్త):** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పుల వేల గోంతుకలు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆర్.సుందరం కోరారు. ప్యాపిలిలో ఎస్సీ కాంప్లెక్స్‌లో సోమవారం మాదిగల సాంస్కృతిక ప్రదర్శన కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎసీ ్స వర్గీకరణను అమలు చేయాలని సు ప్రీంకోర్టు తీరు ్ప ఇచ్చినప్పటికి ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ద్వజమెత్తారు. పిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమానికి మాదిగలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవుల నాగరాజు, ఎంఎస్‌సి మండల అధ్యక్షులు రెడ్డిపోగు విజయకుమార్ మాదిగ, ఊటకొండ ఆర్.పాలరాజు, ఆర్. రాజేష్, టి.కళ్యాణ్, కంబగిరిస్వామి, దుర్గారావు, వెంకటేశ్వరరావు, ఓబులపతి తదితరులు పాల్గోన్నారు.

## నేడే రథసప్తమి..



**కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి : పురోహితులు చిత్తూరు సురేష్ కుమార్**

**నందికొట్కూరు టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** నందికొట్కూరు పట్టణంలోని కోటా వీధిలో వెలసిన శ్రీ ఛాయా ఉషా సమేత శ్రీ సూర్యవనారాయణ స్వామి దేవస్థానంలో నేడు రథసప్తమి సందర్భంగా నిర్వహించే పూజలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయినట్లు పురోహితులు చిత్తూరు సురేష్‌కుమార్ సోమవారం తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రథసప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి అలయ కమిటీ అధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయయ్యాయన్నారు. ఉదయం 5 గంటలకు స్వామి వారికి అభిషేకం, 8గంటల నుంచి 10 గంటల వరకు రథసప్తమి దాతల కుంకుమార్చన అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం పూర్తి అయ్యాక సాయంత్రం 3 గంటల నుంచి కళ్యాణమూర్తుల ఉత్సవ విగ్రహాలను రథం మీద కూర్చుండబెట్టి రథోత్సవం జరుగుతుందన్నారు. భక్తాదులకు సూదిరెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నదాన ఏర్పాట్లు చేశారన్నారు. ఎంతో విశిష్టత ఉన్న రథసప్తమి రోజున భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని సురేష్‌కుమార్ సూచించారు.



## తెర్నేకల్‌లో భగీరథ భవన్ నిర్మాణానికి భూమి పూజ

**దేవనకొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో భగీరథ భవనానికి సోమవారం భూమిపూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి భగీరథ ఉప్పర సగర సంఘం జిల్లా అధ్యక్షుడు బి సత్యన్న,డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ రెడ్రెస్సల్ ఫోరమ్ మెంబర్ ఎన్ నారాయణరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భగీరథ భవన నిర్మానానికి నారాయణరెడ్డి రూ.3లక్షల విరాళాన్ని ప్రకటించారు. సగర సంఘం ఆద్వర్యంలో చేపట్టే భగీరథ భవన నిర్మాణాలకు తనవంతు ఆర్థిక సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. భవన నిర్మాణ భూమి కార్యక్రమానికి గ్రామంలోని సగరులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## వైభవంగా రామాయణం పరీక్షలు అభినందన సభ



**కర్నూలు విద్య. ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జరిగిన రామాయణం పరీక్షలు నిర్వహించిన పాఠశాలల యాజమాన్యం మొదటి స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ రామాయణం మత గ్రంథం కాదని భారతజాతీయ గ్రంథమని, సామాజిక రామాయణంలో ఉండే పాత్రలన్ని సామాజిక సమరసతను తెలియజేసే మహాగ్రంథమన్నారు. 10 వేల మంది విద్యార్థులు పాల్గొన్న రామాయణం పరీక్షల్లో అందరు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ నగరంలో 15 పాఠశాలల్లో నిర్వహించిన రామాయణం పరీక్షల్లో కర్నూలు జిల్లాకు రెండవస్థానం రావడం గర్వకారణమన్నారు. అనంతరం పాఠశాలల్లో యాజమాన్యాలకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామాయణం పరీక్షల రాష్ట్ర కన్వీనర్ గూడా సుబ్రమణ్యం, ఆదిత్య విద్యాలయం అధినేత, జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవయ్య జిల్లా కార్యదర్శి కాళింగి భానుప్రకాష్, ఈపూరి నాగరాజు, అయోద్య శ్రీనివాసరెడ్డి, పావని, ఈపూరి శ్రీలక్ష్మీ, ఉపేంద్ర నాయక్, భజరంగ్‌దళ్ కన్వీనర్ జేపి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాలకు కావాల్సిన అన్ని పనులను చేస్తాం

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** నర్సింగ్ కళాశాలకు కావాల్సిన అన్ని పనులు పూర్తిచేస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన ప్రభుత్వ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ఆయన అకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలు మరియు నర్సింగ్ భవనాల గురించి ఆరాతీశారు. కళాశాలలో సెక్యూరిటి, ప్లబింగ్ వర్కు, ఎలక్ట్రికల్ వర్కు తదితర సమస్యలున్నాయని తెలపగా స్పందించిన సూపరింటెండెంట్ నర్సింగ్ కళాశాలకు కావాల్సిన పనులను వెంటనే పూర్తి అయ్యేటట్లు చేస్తానని వారికి హామి ఇచ్చారు. పుల్లారెడ్డి స్వీట్స్ నందు ఉన్నటువంటి సాలమ్మ సత్రం వసతి గృహాలను తనిఖీచేసి అక్కడన్న సిబ్బందితో ఆరాతీశారు. అనంతరం ఐపి పేషెంట్స్‌కు వసతుల విషయపై పేషెంట్లకు అవగాహన కల్పించాలని జిపిఆర్ ట్రస్ట్ సిబ్బందికి అదేశించారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.కిరణ్‌కుమార్, నర్సింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

1ఆలూరు : పోస్టర్లు విడుదల చేస్తున్న ముత్యాల గాదిలింగ

## ఈ నెల 7న హాలో మాదిగ..చలో హైదరాబాద్..!

**:- ఎస్‌సి వర్గీకరణ అమలుకై లక్షల డప్పుల..వేల గొంతుల వాల్‌పోస్టర్లు విడుదల..**
**:- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ**



**ఆలూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన ఎస్‌సి వర్గీకరణ అమలుకై హైదరాబాద్ పట్టణంలో జరిగే హాలో మాదిగ.. చలో హైదరాబాద్.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ పిలుపునిచ్చారు. సోమవారం పటణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు ఎస్‌సి వర్గీకరణ అమలుకై లక్షల డప్పులు.వేల గొంతుల వాల్‌పోస్టర్లను ఎమ్మారీ ్పఎస్,ఎంఎస్‌పి నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణే ధ్యేయంగా పోరాటం కొనసాగిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆద్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ పట్టణంలో జరిగే భారీ సంస్కృతిక ప్రదర్శనకు పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా మాదిగల సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఎస్‌సి వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి తక్షణమే పార్లమెంట్‌లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి సీనియర్ నాయకులు దాదాభాయ్, మల్లయ్య, రాజన్న, ఎంపిటిసి మల్లికార్జున,సుధాకర్,గంగాధర్,శేఖన్న, ఉచ్చురంగ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ



**దేవనకొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఎస్పీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ పాటిల్‌ను రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులు సోమవారం కర్నూలులోని ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాల గురించి చర్చించారు.

## ఇళ్ళ స్థలాలు మంజూరు చేసేంత వరకు పోరాటం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసేంత వరకు పోరటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురాంమూర్తి తెలిపారు. సోమవారం స్తానిక పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహాసిల్దార్ బి.శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానం చేసిన నేపథ్యంలో వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు దాటుతున్న సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంలేదని వెంటనే ప్రభుత్వం స్పంధించ పోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు ఉదృతం చేస్తామని వరు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ, మండల కార్యదర్శి మజీద్. ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుడికి వెండి వస్తువులు విరాళం



**మంత్రాలయం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** మంత్రాలయంలో వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయానికి టెంకాయల వ్యాపారి శేఖర్ కెజివెండి దీపాలను సోమవారం విరాళంగా అందజేశారు.అదేవిధంగా వీరభద్రస్వామికి పరమేష్‌గౌడ్, సోమనాథ్‌గౌడ్‌లు 300 గ్రాముల వెండి,ఇంజనీరింగ్ వెంకటేష్ కుటుంబ సభ్యులు 300 గ్రాముల వెండిబెత్తెలు విరాళంగా ఇచ్చారు.ఆలయ అర్చకులు వీరేష్‌స్వామికి అందజేశారు.వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు హంపయ్యస్వామి, సిద్దలింగయ్యస్వామి, చంద్రన్నగౌడు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రుణాల ధరఖాస్తులకు చివరితేది 7

**-ఎంపీడిఓ భాగ్యలక్ష్మి**

**రుద్రవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** బిసి రుణాలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ఈనెల 7 చివరితేది అని ఎంపీడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ ద్వారా బిసి వర్గాల వారు రుణాలు పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్నవారికి రూ.75 వేలు సబ్సిడీ, రెండు నుండి మూడు లక్షల రూపాయల వరకు రుణాలు తీసుకున్నవారికి లక్ష ఇరవైఐదువేలు సబ్సిడి, మూడు లక్షల నుండి ఐదు లక్షల వరకు రుణాలు తీసుకున్నవారికి 2 లక్షలు సబ్సిడి ఉంటుం దన్నారు. ఈ అవకాశాన్ని బిసి వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## నేడు జరిగే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**:- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్‌కుమార్**

**ఆలూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నేడు జరిగే జాబ్‌మేళను నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్‌రాజ్‌కుమార్,కళాశాల ప్రిన్సిపల్ రమాదేవిలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో క్రెడిట్ యాక్సెస్,గ్రామీన్ లిమిటెడ్,సన్‌కిసాన్ అగ్రి కో కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలో హాజరయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివి 18-35సం॥ల వయసులోపు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈ జాబ్‌మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు రూ. 15వేల నుండి రూ.20వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం 9010003132ను సంప్రదించాలన్నారు.

## పట్టణంలో నాటుసారా పట్టివేత



**నందికొట్కూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాల ఉన్నతాధికారుల దేశాల మేరకు నాటుసారా నిర్మూలనకై విస్తృతంగా దాడులు నిర్వహిస్తుండగా పట్టణంలోని ఎరుకల పేటలో జరిపిన దాడులలో నాటుసారా అమ్ముతున్న పాలకొండ లక్ష్మిదేవి వద్ద 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లుగా ఎక్సైజ్‌శాఖ స్టేషన్ సి.ఐ. రామాం జనేయులు తెలిపారు. ఇకపై నియోజకవర్గంలో నాటుసారా తయారు చేసిన అమ్మిన ప్రభుత్వ ఆదేశల మేరకు కఠిన చర్యలు తప్పవని సి.ఐ.హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై.జఫరుల్లా, సిబ్బంది శంకర్‌నాయక్,పద్మనాభం, శివన్న, సుధీర్‌కుమర్, మధు ప్రసాద్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు,

## పట్టణ పౌర సదుపాయాలకై ప్రజలు ఉద్యమించాలి



**ఆత్మకూరు,ఫిబ్రవరి03,ప్రభాతవార్త:** పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రణదీర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటి గ్రేడ్ 3 మున్సిపాలిటి అయిన తరువాత పొయ్యిలో నుండి పెన్నంలోకి పడినట్లుగా ప్రజల తీరు మారిందని అన్నారు. పట్టణంలో ఏ వీదిలోకి పోయిన చిన్న పాటి వర్షానికి రోడ్లు చేపల చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. పట్టణంలో అనేక వీదులలో సిమెంట్ రోడ్లు 24 వార్డులలో డ్రైనేజి వ్యవస్థ లేక ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దోమల నివారణకు పట్టణంలో పాగింగ్ చర్యలు చేపట్టడం లేదని, పట్టణంలో కుక్కలు ప్రజల పై చిన్నారులపైన వృద్దుల పై వీరవిహారం చేస్తున్న మున్సిపాలిటి అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పట్టణ ప్రజలకు దాహార్తి సమస్యను వెంటనే తీర్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు సురేంద్ర, ఇస్మాయిల్, వీరన్న, బాస్కర్, తదితరులు పాల్గోన్నారు.

## టెంకాయపై ఉరుకుంద ఈరన్న స్వామి రాజగోపురం.

**:-మహా కుంభాభిషేకం వేళ భక్తిని చాటుకున్న ఆదోని యువకుడు..**



**కోసిగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామికి జరుగుతున్న మహా కుంభాభిషేకం సందర్భంగా రాజగోపురంను టెంకాయపై చిత్రికరించి స్వామి భక్తిని చాటుకున్నాడు ఆదోని యువకుడు..ఈరన్న స్వామి దేవాలయానికి సంబందించి నూతనంగా నిర్మించినఐదు గోపురాలలో మహా కుంభాభిషేకం జరుగుతోంది.. దీనిని పురస్కరించుకుని ఆదోని మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మల్లికార్జున అనేయువకుడు మూడు గంటల పాటు శ్రమించి స్వామివారి టెంకాయపై తూర్పు రాజగోపురంను చిత్రికరించి స్వామి భక్తిని చుటుకునా ్నరు.. తనకు ఉరుకుందఈరన్న స్వామి అంటే ఎనలేని భక్తి అని అందుకే తన వద్ద నున్న పేయింటింగ్‌తో స్వామి వారికి సమర్పించే టెంకాయపై ఈ రాజగోపురం వేయడం జరిగిందని యువకుడు తెలుపుతున్నారు..

## పాఠశాలలను తనిఖీ చేసిన ప్రాజెక్టు కో-ఆర్డీనేటర్



**నందికొట్కూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** పట్టణంలోని ఉర్దు పాఠశాలలో ఇటీవలే గేటు కూలీ చిన్నారి మృతి చెందిన సంఘటన దృష్ట్యా సోమవారం నంద్యాల జిల్లా అడిషినల్ ప్రాజెక్టు కో-ఆర్డీనేటర్ ఎస్.ప్రేమంతకుమార్ తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉర్దు పాఠశాలను, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను, కోనేటమ్మపల్లె గ్రామంలో శిథిలావస్తలో ఉన్న పాఠశాల గదులను పరిశీలించారు. వీటిపై యం.ఇ.ఓ.సుభాన్ నివేదికను అందజేశారు. అనంతరం కో-ఆర్డనేటర్ సంతగేటు పాఠశాల వద్ద ఉన్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసమయంలో విధులలో ఉండాల్సిన సిబ్బంది ఎలాంటి అనుమతి లేకుండా వెళ్ళడంతో రవిబాబు, విజయకుమారికి షోకాష్ నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యం.ఇ.ఓ. సుబాన్, జిల్లా అకడమిక్ మానిటర్ ఆఫీసర్ లలితకుమారి, ఉర్దు పాఠశాలల అకాడమిక్ మానిటరింగ్ అధికారి యూనస్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాబివృద్ధితో మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకోవాలి-పిడిశ్రీదరరెడ్డి



**కోవెలకుంట్ల, పిబ్రవరి 3,ప్రభాతవార్త:** చిరువ్యాపారాలు చేసుకుని నైపుణ్యాబివృద్ధితో మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకోవాలని డిఆర్‌డిఎ పిడి శ్రీదరరెడ్డి ,లీడ్ బ్యాంకు మేనేజరు రవీంద్ర జిల్లా పరిశ్రమల అదికారి శివప్రసాదు మహిళలకు సూచించారు. కోవెలకుంట్ల పట్టణంలో వెలుగు ఆఫీసులో ఎపియం చంద్రశేఖరు నేతృత్వంలో మూడు రోజులుగా జిల్లా గ్రామీణాబివృద్ధి సంస్థ తరుపున మహిళలకు అల్లీకలు, బ్యాంగులు, ఫుడ్‌ప్రాసింగ్‌పై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భముగాసోమవారము డిఆర్ఎ పిడి శ్రీధరరెడ్డి లీడ్ బా ్యంకు మేనేజరు రవీంద్ర,పరిశ్రమల శాఖ అదికారని శివ్రసాదులుపాల్గొని మహిళలకు శిక్షణ కూడా అందించారు. అనంతరము శిక్షణలో పాల్గొన్న వారికి సట్టిపికెట్లు అందించారు. ఈసందర్బముగా ఏర్పాటు చేసిన సమయావేషములో పిడి మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మీరుయ నైపుణ్యముతో నేర్చుకున్న విద్యతో మీ జీవితాల్లో కొత్త కాంతులతో వెలుగులు నింపుకోవాలని చెప్పారు. మీరు జీవితము చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు అన్ని బ్యాంకులు రుణం ఇవ్వడానికి సిద్దంగా ఉన్నాయని చెప్పారు.మీకు ఇక్కడ మూడు రోజుల పాటు నేర్చుకున్న విద్యను వృదా చేసుకుండా దానిని సద్వినియోగము చేసుకుని చిరువ్యాపారాల్లో స్థిరపడి మీరు భవిషత్తులో ముందుసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు మనోజ్, సుదర్శన్ శిక్షకుడుశ్రీనివాసలు, సిసి గోపాలకృష్ణ, వెంకటస్వామి బాషా, బ్యాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కోడుమూరు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః** స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సోమవారం కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ కందుల కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కంది పంటలను సాగు చేసి పండించుకున్న దిగుబడులను ప్రభుత్వమే కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. కర్నూలు మార్క్‌ఫెడ్ ద్వారా కందులను ఇక్కడే కొనుగోలు చేసుకోవచ్చాన్నారు. మద్యదళారుల చేతిలో మోస పోకుండా ప్రభత ్వమే రైతులకు లాభసాటిగా ఉండే విధంగా క్వింటాల్‌కు 7,550 రూపాయలుగా కొనుగోలు చేసుకుటుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మేనేజర్ నాగేశ్వరరెడ్డి,స్థానిక టీడీపీ నాయకులు ఎల్లప్ప నాయుడు,ఆర్ఎస్కే సిబ్బంది జయంత్,ప్రవీణ్, విజయశాంతి, నాగరాజు,ఇలియాస్,మండలంలోని కోడుమూరు,వర్కూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై దాడి

**- ముగ్గురి పై కేసు నమోదు**

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో వ్యక్తి పై దాడిచేసిన ఘటనలో ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు దూదేకుల బాలయ్య అనే వ్యక్తి పై ఇదే గ్రామానికి చెందిన దస్తగిరి బాబు, కుళాయిస్వామి, మహేంద్ర అనే వ్యక్తులు పాతకక్షలు మనస్సులో పెట్టుకుని సోమవారం బాలయ్య ఇంట్లోకి ప్రవేశించి కట్టెలతో దాడి చేశారన్నారు. బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పైన తెలిపిన ముగ్గురి పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలియజేశారు.

# పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 95 ఫిర్యాదులు...

**: విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం..: జిల్లా ఎస్పీ. శ్రీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఖిఖిప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి



వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. **ఫిర్యాదులలో కొన్ని..** నా పేరు నాగమణి నేను నందమూరి నగర్ లో నివాసం ఉంటున్నాను మా నాన్న ప్రభాకర్ నా చిన్నతనం నుండి మా అమ్మను నాకు చూపించకుండా కువైట్ లో ఉంది సౌదీలో ఉందని చెబుతున్నాడు.నేను మా అమ్మను చూపించమని గట్టిగా అడుగుతే మా చిన్నాన్న కొడుకు ప్రసాదు తో మమ్మల్ని భయపెడుతూ మా అమ్మ ఆచూకీ చెప్పకుండా ఉన్నడని నాకు న్యాయం చేయండని జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. నేను నంద్యాల పట్టణంలోని ఫరూక్ నగర్ నందు నా ఇల్లు బాడుగకు ఇచ్చాను.మా ఇంటిలో వివాహం నిమిత్తం బాడుగకు ఇచ్చిన ఇల్లు ఫరూక్ అను వ్యక్తి ఇల్లు ఖాళీ చేయకుండా నన్ను దుర్భాషలాడినాడని ఫీ. ఫరూక్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని నంద్యాల పట్టణానికి చెందిన సయ్యద్.షఫీ ఉన్నిసా జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## నులి పురుగుల నివారణ మాత్రలను మింగించండి : జిల్లా కలెక్టర్

**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధిః**
జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి చేత అల్బెండజల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాసమస్యల పరిష్కారవేదికలో భాగంగా నులిపురుగుల నివారణ కార్యక్రమంపై సబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 10 నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 1-19 సంవత్సరాలలోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. 1663 అంగన్‌వాడీ కేంద్రాలు, 1957 ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత అలెబ్ండజోల్ 400 గ్రాముల మాత్రలను మింగించాలని కలెక్టర్ సూచించారు. నులిపురుగుల వల్ల జీర్ణాశయంలో



కలిగే అనారోగ్యసమస్యలు, ముఖ్యంగా అడపిల్లల్లో వచ్చే రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని కలెక్టరు సూచించారు. అనంతరం నులిపురుగుల నివారణపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణుచరణ్, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.కాంతారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గురురాజ పాఠశాలలో వసంతపంచమి వేడుకలు

**– చదువుతోనే విద్యార్థుల పురోభివృద్ధి**
**– శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ పి దస్తగిరిరెడ్డి**

**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః**



చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్తు ఇస్తుందని విద్యార్థులకు ఏకైక ఆస్తి చదువేనని శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా.పి.దస్తగిరి రెడ్డి సూచించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలోని శ్రీగురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో డైరెక్టర్ షేక్షావలిరెడ్డి ఆధ్వర్యంలో వసంతపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత డా.దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు. వసంతపంచమి వేడుకల్లో భాగంగా వందమంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీమాతకు ఎంతో ప్రీతికరమైన రోజు అని తెలిపారు. ప్రతిసంవత్సరం గురురాజ పాఠశాలలో పిల్లలచే అక్షరభ్యాస కార్య క్రమాని నిర్వహించడం అనవాయితీగా వస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో పాల్గొన్న చిన్నారులకు బాసర సరస్వతీమాత చిత్రపటాన్ని అందజేశారు.

## వైభవంగా ఉరుకుంద ఈరన్నస్వామి వారి మహా కుంభాభిషేకం మహోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు**

**కౌతాళం, ఫిబ్రవరి03, ప్రభాతవార్త;**
కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ (ఈరన్నస్వామి)స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు గోపురాలు కలశ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవం ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి మేడేపల్లి విజయరాజు, ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి కలశ, విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యమ్‌బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వారికి ఆలయ అధికారులు, పూజారులు ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేసి శాలువా పూలమాలలతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షులు, పి.తిక్కారెడ్డి,




పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్నస్వామి మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, జిల్లా కార్యనిర్వహణాధికారి కొత్రేష్‌గౌడ్, తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్‌శెట్టి, తెలుగు యువత రవితేజశెట్టి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమరనాథ్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కో ఆర్డినేటర్ విజయరామిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, బీసీ సాధికారిక సభ్యులు సిద్ధు, ఉరుకుంద గ్రామ సర్పంచ్ సురేంద్ర, ఈరప్ప, రాజబాబు, ఐటీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మంజునాథ్‌ధని తదితరులు పాల్గొన్నారు.

## రోళ్ళపాడులో మహర్షి వాల్మీకి గుడి కోసం భూమి పూజ..



**మిడుతూరు జనవరి 3 ప్రభాతవార్త:**
మండలంలోని రోల్లపాడు గ్రామంలో వాల్మీకి మహర్షి గుడి నిర్మాణానికి వేద పండితులు వేదమంత్రాలు మధ్య భూమి పూజ చేశారు. మొదట గణపతి పూజ, నవగ్రహారాధన, దిక్పాలక పూజ, వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో పూజ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణం వల్ల భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ధార్మిక చైతన్యం లభించడంతోపాటు భావితరాల వారికి వారసత్వంగా ధర్మ బోధన చేసే పవిత్ర స్థలంగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం వాల్మీకి బోయ సంఘం కార్యవర్గ సభ్యులు మాండ్ల మల్లికార్జున, బోయ శివశంకర్, వాల్మీకి రవి, గ్రామ సర్పంచ్ పే రెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామి రెడ్డి, రామకృష్ణారెడ్డి, మురళీ మోహన రెడ్డి, మై రావణ రెడ్డి, గౌరీశ్వర నాయుడు, బోయ వెంకటన్న, పచ్చర్ల రమణ, ఆకుల రంగనాయకులు, వాల్మీకి మురళి, ఎల్లయ్య, వాల్మీకి నాయుడు, పచ్చర్ల వెంకటస్వామి, పచ్చర్ల శీను, మిట్టమీద రామకృష్ణ, ఆకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్...1.... మహర్షి గుడికి భూమి పూజ...

## సాయిప్రసాద్‌రెడ్డికి సవాల్



**ఆదోని,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:**
మేము రాజీనామాకు సిద్దం. మీదాంట్లో ఇనామినేషన్‌గా గెలిచిన కౌన్సిలర్లు రాజీనామాకు సిద్దమా.. అని బిజెపి కౌన్సిలర్ లలితమ్మ,జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయకృష్ణలు సోమవారం సవాల్ విసిరారు.సోమవారం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకులు చెబుతున్న విధంగా మాకౌన్సిలర్లు రాజీనామాకు సిద్దమని ఇనామినేషన్‌గా విజయం సాధించిన వైసిపి కౌన్సిలర్లు ఏరోజు రాజీనామా చేస్తారో మీరే తెలియజేయాలని అదేరోజున,అదే సమయానికి మా కౌన్సిలర్లు కూడా రాజీనామాకు సిద్దమని మాజీ ఎంఎల్ఏ సాయిప్రసాద్‌రెడ్డిపై సవాల్ విసిరారు.ఇప్పటికే మావద్ద వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కబ్జాకు గురయిన బాధితుడు మావద్దకు వచ్చి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు,త్వరలో వారికి కూడా ఎంఎల్ఏ ఆధ్వర్యంలోబాధితులకు న్యాయం చేస్తామన్నారు.ఆదోని శాసన సభ్యులు డా.పార్థసారధి ఎనిమిది నెలల్లోనే ఆభివృద్దిపై మాట్లాడారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేష్,మధుసుదన్‌శర్మ, రమాకాంత్, శ్రీనివాస్‌ఆచారి,వాల్మీకి సాయిప్రసాద్,వీరేష్, మల్లిక,రవి,అజయ్, శ్రీకాంత్,లక్ష్మినారాయణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను ఏఅధికారి నిర్లక్ష్యం చేయవద్దు

**ఆదోని,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:**



పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ప్రతిఒక్క అర్జీలను సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వచ్చినఅర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సమృద్ధి పరిచేలా చూడాలని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు.సోమవారం స్థానికసబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో సబ్‌కలెక్టర్ పాల్గొని ఆయా మండలాల వినతులను స్వీకరించారు.మండలంలోని ఆయాశాఖల అధికారులకు చెందిన సమస్యలను తెలియజేస్తూ అర్జీల గడువులోపు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోపు వెళ్ళకుండా చూడాలన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ చల్లాకళ్యాణి,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, శ్రీను,సూర్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ పద్మజ, ఆర్‌అండ్‌బి డిఈ వెంకటేశ్వర్లు,ఆర్‌టిసి మేనేజర్ మహమ్మద్‌రఫి తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌ని విజయవంతం చేద్దాం

**: లక్షడంపులు వేల గొంతులు**
**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**
ఈరోజు ఉదయం కర్నూలు బుధవారపేట ఎంఆర్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏడవ తేదీ హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వేల గొంతులు నినాదంతో ఎస్సీ వర్గీకరణకై ప్రతి ఒక్క మాదిగ సోదరుడు ఒకడబ్బుతో చలో హైదరాబాద్ కార్యక్రమానికి హాజరుకావాలని ఈరోజు బుధవారపేటలోని 15 వ వార్డు ఎమ్మార్పిఎస్ పోస్టర్ని రిలీజ్ చేశారు ముఖ్య అతిథులుగా ఆనంద్ మాదిగ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్కు ప్రతి ఒక్కరూ ఒక డబ్బుతో వచ్చి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 15వ వార్డు ఇంచార్జ్ మోజెస్ మాదిగ కుమార్ మాదిగ నరేష్ మాదిగ శ్రీనివాసులు నారాయణ ఎమ్మార్పిఎస్ నెంబర్లు పాల్గొనడం జరిగింది



## గుండెపోటుతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**– తక్షణ ఆర్థిక సహాయంను అందించిన నియోజకవర్గ టీడీపీ నేత డి. విష్ణువర్ధన్‌రెడ్డి**
**కోడుమూరు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః**
కోడుమూరు పట్టణ శివారులోని కొండపేటలో నివాసముంటున్న సీనియర్ ట్రాక్టర్ డ్రైవర్ బోయ నాగరాజు (60) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం రాత్రి కూతురు కొడుకు పెళ్లి వేడుకలు ముగించుకొని ఇంటికొచ్చి పడుకున్నాడు. ఉదయం నిద్రపోతున్న తండ్రి నాగరాజును కుటుంబ సభ్యులు లేపగా అప్పటికే మృతి చెందిన విషయాన్ని గుర్తించారు.ఈ విషయాన్ని అదే కాలని దగ్గరలో ఉన్న టీడీపీ నాయకులు గంగాధర్ నాయుడు ద్వారా తెలుసుకున్న కోడుమూరు టీడీపీ ఇంచార్జ డి.విష్ణువర్ధన్‌రెడ్డి తక్షణ సహాయంగా కుటుంబ ఖర్చులకు గాను పదివేల రూపాయలను ఆర్థిక సహాయంను అందించారు. అంతే గాక మృతుడు గత ఏడాది కింద తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని తమ నేత విష్ణువర్ధన్‌రెడ్డికి,కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకుపోయి చంద్రన్న భీమా ద్వారా ఆర్థిక సహాయంను అందించేందుకు కృషి చేస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వ బాలికల పాఠశాల చైర్మన్ శ్రీనివాసులు,టీడీపీ కార్యకర్తలు బుడగజంగాల ఇబూతి రంగనన్న,సిరిగిరి తిమ్మప్ప,కడమంచి జమ్మన్న,సిరిగిరి శ్రీకాంత్,యడవల్లి బాలు,సిరివాటి మహేష్‌లు మృతిని కుటుంబానికి సంతాపం తెలిపారు.

## ఐఎంసి ఆయుర్వేదిక్ కేంద్రం ప్రారంభం

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః**




కర్నూలు టౌన్ నందికోటూరు రోడ్డుల నూతన ఐఎంసి మెగా ఆయుర్వేదిక్ కేంద్రం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, ఐఎంసి ఆయుర్వేదిక్ కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ జనార్ధన్‌గౌడ్‌లు పాల్గొని మాట్లాడుతూ కర్నూలు మొదటి ఐఎంసి ఆయుర్వేదిక్ కేంద్రం ప్రారంభించడం ఇక్కడ అన్ని మందులు కూడ సహజ సిద్దంగా తయారుచేయ బడ్డయని తెలిపారు. నాగపూరి వినోద్ బాబు ఐఎంసి ఆయుర్వేదంతో వచ్చే ఫలితాల వివరాలు తెలుపుతూ ప్రకృతి సహజసిద్ధమైన వనమూలికలు అలోవేర బెర్రి, సంజీవిని, నొని, శ్రీతులసి మొదలగు ప్రకృతి సిద్ధంగా పండించినటువంటి వాటితో మందులు తయారుచేస్తున్నారని దీర్ఘకాలికంగా బాధపడుతున్న మోకాళ్ళ నొప్పులకు గానీ, మోకాళ్ళల్లో గుజ్జు అరిగిపోయినప్పటికి గుజ్జు తిరిగి పొందగలిగే శక్తి ఈ ఆయుర్వేదంలో ఉంది. అదేవిధంగా వెన్నునొప్పితో దీర్ఘకాలికంగా బాధపడుతున్న వారికి కూడ ఈ ఐఎంసిలో మందులు తయారుచేయబడ్డాయి. షుగర్‌వ్యాధితో బాధపడువారికి కూడ నయం అయ్యే అవకాశం ఉంది.మనిషి తల నుండి అరికాలు వరకు అన్ని రోగాలకు నయం అయ్యేవిధంగా ప్రకృతి సిద్దంగా తయారుచేయ బడ్డాయని తెలిపారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టిడిపి యువనేత యుగంధర్ రెడ్డి

**: గాయపడిన చిన్నారికి ఆపన్న హస్తము అందజేత**
**: తక్షణం స్పందించి ఆర్థిక సహాయం పంపిన యుగంధర్ రెడ్డి పై వెల్లువెత్తిన అభినందనలు**





**ఆత్మకూరు, ఫిబ్రవరి 03 ప్రభాత వార్త :** శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వై. యుగంధర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామానికి చెందిన శివ , సునీత దంపతుల కుమార్తె త్రీజ అనే బాలిక నూతనంగా నిర్మిస్తున్న ఇంటి ఆవరణంలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కాంపౌండ్ వాల్ గేట్ మీద పడి తీవ్రంగా గాయపడింది. దీనితో తల్లిదండ్రులు మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే సుమారు రూ.5లక్షలు పైగా ఖర్చు రావడం.. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంగా సాయం కోసం విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని హామి ఇచ్చి, తన సొంత నిధుల నుంచి రూ.10,000/ లను వాటి ఫోన్ పే కు పంపి యువ నాయకుడు యుగంధర్ రెడ్డి తన మానవత్వాన్ని, దాతృత్వాన్ని చాటుకొని నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఇదే స్ఫూర్తితో అందరూ మానవత్వంతో స్పందించి ఆపదలో ఉన్నవారికి అండగా ఉండాలని కోరారు. త్రీజ ఆరోగ్యం మెరుగు పడేందుకు అవసరమయ్యే వైద్య ఖర్చులకు ప్రతి ఒక్కరూ స్పందించి సహాయం చేయాలని కోరారు.

## స్వామి కార్యం పేరుతో.. స్వకార్యం..!

**: ఎడాపెడా ఎర్రమట్టి తవ్వకాలు**
**: పేరుకు రైల్వే అనుమతులు.. సరఫరా ఇటుకల బట్టీలకు..!**



**నంద్యాల, పిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి**






నంద్యాల జిల్లాలో ఏది చేసిన వేరైటీగా ఉంటుందంటే ఇదేమరీ అనుమతి రవ్వంతా చేసేది కొండంతా స్వామి పేరుతో భక్తులు స్వకార్యయు పదిలం చేసుకోవడమంటే ఇదే మరినూ పేరుకు రైల్వే ను అనుమతి తీసుకుని దానిని అడ్డు పెట్టుకుని ఏకంగా తమ సొంత ఇటుకల బట్టికరు ఎర్ర బంగారమును తరిస్తున్నా రెవెన్యు అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు మహానంది మండలంలో చోటు చేసుకుంటుంది. వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా కేంద్రములో రైల్వే అదునీకరణ పనులు ముమ్మరంగా చేపట్టుతున్నారు. ఇందు కోసం ఎర్రబంగారము అంటే ఎర్రమట్టిని సరఫరా చేసుకునేందుకు అనుమతులు తీసుకున్నట్లు సమాచారము అయితే ఇక్కడి రైల్వే శాఖ పనులకు తరలించేది రెండు మూడు టిప్పర్లు అయితే తమ సొంత ఇటుక బట్టిలకు తరలించే మట్టి ఏకంగా రోజులు 20నుండి 30టిప్పర్లు యదేశ్చగా తరలిస్తున్నారు. స్వామి కార్యయం పేరుతో స్వకార్యమంటే ఇదేమరీ ముఖ్యంగా మహానంది మండలలోని గోపవరము నందిపల్లె గ్రామాల్లో రైల్వేకు ఉన్నతాదికారుల అనుమతులతో మట్టి త్రవ్వకాలు జరుగుతున్నాయి. అయిప ఇదే అదునుగా బావించి కాంట్రాక్టర్లు రైల్వే పేరుతో ఇటుకుల బట్టికు రాత్రులు,పగలు అనే తేడా లేకుండా మట్టిని తరలిస్తు మూడు పువ్వుఉ అరుకాయలుగా సొమ్ము చేసుకుంటున్నారు. కాంట్రాక్టర్ల అనుమతి ఇచ్చింది దేనకి వారు చేస్తున్నది దేని కోసం అనేది అంతా రహస్యం గతంతో గోపవరము గ్రామంలో మట్టిని తరలిస్తుండగా త్రవ్వకాల వల్ల ఒక యువకుడుగా మృతి చెందాడు.ఇంతా జరుగుతున్నా మహానంది రెవెన్యు అదికారులకు ఎందుకు కనిపించడము లేదనేది విశేషము అంటే మట్టిని తరలిస్తున్నతీరు వారికి తెలిసి కూడా ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఈ విషయం ఏలిన వారే ఎరుక?

## శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లె, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామి అమ్మవార్లకు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు కార్యక్రమాన్ని ప్రారంభించిన కాటసాని

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః శ్రీశ్రీశ్రీ గోడల వీర హనుమంతరాయుడు స్వామి దేవాలయ వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శ్రీశ్రీశ్రీ గోడల వీర హనుమంత రాయుడు స్వామి దేవాలయ మూడో వార్షికోత్సవ సందర్భంగా పూజా కార్యక్రమాలో పాల్గొని బండలాగుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ గోపినాథ్ మరియు ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రం మధ్యాహ్నానికే.. బంద్..!

**- మీటింగ్ పేరుతో విధులకు డుమ్మా కొట్టిన అంగన్‌వాడీ టీచర్**
**- దీన్ని అదునుగా తీసుకుని మధ్యాహ్నానికే అంగన్‌వాడీని మూసివేసిన ఆయా**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలోని కోట వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం సోమవారం మధ్యాహ్నానికే మూతపడింది. దీంతో పిల్లలు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోయారు. మీటింగ్ ఉండడంతో అంగన్‌వాడీ టీచర్ జయశ్రీ మధ్యాహ్నానికే విధుల నుండి వెళ్లిపోయారు. దీంతో అంగన్‌వాడీ ఆయా అనసూయ చేసేదేమిలేక పిల్లలను ఇంటికి పంపించి ఆమె కూడా అంగన్‌వాడీ కేంద్రాన్ని మూసివేసి వెళ్లిపోయారు. ఇదే సమయంలో కేంద్రానికి పాలు తీసుకువచ్చే పాల వ్యాన్ రావడంతో కేంద్రం మూతవేసి ఉండడంతో సదరు వ్యాన్ డ్రైవర్ ఆయాకు ఫోన్ చేసి చెప్పడంతో ఆమె వచ్చి కేంద్రాన్ని తెరిచి పాలు తీసుకోని కేంద్రాన్ని మూసివేసి వెళ్లిపోయారు. అయితే ఉదయం 9గంటల నుండి సాయంత్ర 4గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు తెరిచి ఉండాలన్న నిబంధనలు ఉన్నా ఈ అంగన్‌వాడీ సెంటర్‌కు అలాంటివేమి వర్తించవు. అయితే ఇదేమి మొదటిసారి కాదని గతంలో ఇలా ఎన్నోసార్లు తమ సొంత పనుల కోసం సమయం కాకముందే కేంద్రాన్ని మూసివేసినట్లు చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యంగా నీరుగారి పోతుందని ఉన్నతాధికారులు దృష్టిసారించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని సక్రమంగా




నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయం పై సీడీపీవో పద్మావతిని ప్రభాతవార్త వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఫోన్ నాట్ రీచబుల్ వస్తుంది.